# హాస్టల్లో....!

[ శ్రీ కిశోర్ బాబు ]

●

మృదుశైలి అప్పుడే కారు దిగాడు. అత్తగారిల్లు. కమల పత్రిక చదువుతోంది. సుభాషిణి కిటికీ లోంచి చూస్తుంది. ]

"అక్కా! అక్కా! మొద్దూ వచ్చాడే"

"మొద్దూ యెవరే?"

"బావే"

"మృదుశైలా" అంటూ యెదురొచ్చింది కమల.

"సుభా ఏమంటుందో చూచారా! మొద్దూ వచ్చేడే అంటే, యెవరా అని బైటకొచ్చాను.

"ఔనా! కోయిలా!"

"చూడక్కా! కోయిలా అని వెక్కిరిస్తున్నారు. నాకంటే అంత ఎఱ్ఱగా వున్నారేమిటి?"

"నన్నేం చెయ్యమన్నావే!"

"చెప్పకూడదా!"

"కోయిలా!...నీపేరసలు సుభాషిణి అంటే తియ్యగా మాటలుచెప్పేదానవన్నమాట. నీరంగో... చక్కగా పండిన నేరేడిపండు. మరింకేం! నీకా పేరు సార్థకమైందేగా! ఔనా! కమలా!!"

"ఊరుకోండి! ఎప్పుడూ అంతే యేడుస్తుంది",

"అంటే........అప్పుడప్పుడూ అనడానికి లైసెన్సు ఉన్నదన్నమాట. ఔనులే. ఎప్పటికైనా అక్కాచెల్లెళ్లేగా!" సరేగానీ, మీ అమ్మ ఎక్కడికెళ్లింది?"

"అదుగో వస్తోంది"

"నమస్కారమండీ అత్తయ్యా"

"ఎప్పుడొచ్చావునాయనా? మనవాళ్లంతా క్షేమమా?"

"ఆఁ...బాగానేవున్నాం, మీదయవల్ల"

"అయితే స్టూడియో యెలావుంది?"

"అలా అలా వుంది. యుద్ధం మూలాన్ని మెటీరియల్ దొరకడం లేదు.

"సరె లెగూ, ఇప్పటికే ప్రొద్దుపోయింది. భోంచేసింతర్వాత మాట్లాడొచ్చు.

"భోజనానికి లెగండీ."

జమిందారు పాణి వూళ్లోలేరు. కమల తన పెద్ద కూతురవడంచేత కడుపునిండా గారాంపెట్టి పెంచుతున్నాడు. పిల్లకి ముల్లుదిగిందంటేసరి, ముగ్గురు డాక్టర్లు వచ్చిపడతారు. ఓమారు మృదు మీద మోహంకొద్దీ చాలదినాలు చూడకపోవడంచేత మనోవ్యాధి పట్టుకుంది కమలకి. ఆ సంగతి పాణికి తెలియదు, పాపం. ఇంజక్షనులెన్నో యెక్కిం


## మదనకామేశ్వర లేహ్యాము




బలవర్థకమయినది. మేహము నిక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, మొదలగు వాటిని హరించి, మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, భోగశక్తిని కలిగించుటలో అప్రతిహతమయినది.

2 డబ్బీలు చాలును.

20 తులముల డబ్బీ రు. 2-0-0

## రోజాపుష్ప లేహ్యాము

మధురమయినది. మలబద్ధకమును ఖండించుటలో అమోఘమైనది. అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి, మొదలగు వాటిని హరించి కొలవిరేచనమును చక్కగా కలిగించును.

15 తు॥ డబ్బీ రు. 1-0-0 వి. పి. చార్జి ప్రత్యేకము.

అన్ని ఔషధముల క్యాటలాగు ఉచితం.

పి. సి. ఎ. అండు కంపెనీ,

ఆయుర్వేదసమాజం-పెరిదేపి, నెల్లూరుజిల్లా.

చారు. చివరికి మళ్లీ మృదుతోటే మాయమైంది జబ్బు. మృదు శైలి సామాన్యకుటుంబంలోవాడు. ఆర్టుస్టూడియో పెట్టుకుని ఆ చిత్రాలమీద జీవితాన్ని నడుపుతున్నాడు. మృదుని మనసారా ప్రేమించింది కమల. కాని ఆ బాంధవ్యం తన తల్లిదండ్రికి అణుమాత్రం కిట్టదు. క్షణం తలవంటే పూరుకోలేడు మృదు. కమలందే తన ప్రాణంకంటే ఎక్కువ తీపిగా చూచుకుంటున్నాడు.

తన జీవితంలో తరలివచ్చే కష్టకెరటాలన్ని దాటడానికి కమల సాహసిస్తుందా! అనుకుంటూ అప్పుడే కళ్లుమూస్తున్నాడు. కన్నీళ్లు పెట్టుకుని కాళ్లదగ్గర కూర్చుంది కమల, అశ్రుకణాలు ఝుల్లున రాలి పడ్డాయి మృదు కాలిమీదు.

"కమలా...!"

జవాబులేదు.

"కమలా !...అరే! ఇదేమిటి! కళ్లంటే నీళ్లు. (కళ్లుతుడుస్తూ దగ్గరకు చేర్చుకున్నాడు.)

"మా నా...న్న...గా...రు"

"ఏం జరిగింది?"

"సంబంధం మాట్లాడ్డానికి వెళ్లారు."

"ఇస్స్...యిందుకే...! కళ్లతడా!"

"కన్నింగుగా తప్పించుకుంటే.....దాంట్లో మజావుందిగానీ, యేడిస్తే...యేం లాభం? ఇంటరు పూర్తైయ్యేవఱకు పెళ్లిచెయ్యరు గదా! ఈలోపు మాట్లాడి వుంచితేమాత్రం నష్టమేముంది? ఈ సంవత్సరంలోపు మనంకూడా తగిన ప్రయత్నంచేద్దాం. చూడు..."లైలామజును" మనకు తోడుగానే వున్నారు. ఆ పిక్చర్ నీవు చూడలేదు గానీ...అబ్బ! ఆ ప్రేమపక్షులు నిజంగా తమ ప్రాణాల్ని మంచి


క్రొత్తరకాలు ! క్రొత్తపోకడ



స్వచ్ఛమైన బంగారు - కావలసినప్పుడు
సొమ్ము చేసుకొనవచ్చును.


ఈ నగలు బంగారు గిల్టు వేసినవికావు. లోపల లోహపు కడ్డీమీద బంగారు రేకు తొడగబడియుంది. కొద్దిఖరీదుకే ఎక్కువ నగలొస్తాయి.

మా ఖాతాదారులందరు మా టి. సి. యస్. గోల్డన్ మెటల్ నగలు కొన్ని సంవత్సరాలయిన తరువాత కాంతి తగ్గుచున్నవి; అట్లులేకుండా చేయవలసినదని వ్రాసిన లేఖలకు మేము యీ జీవితకాల గ్యారంటీ రకాలను ప్రచారంలోకి పెట్టుతున్నాము.

ఉంగరము ఒకటికి రు. 10-0-0, వి. పి చార్జీ 0-10-0.

| | | | |
|---|---|---|---|
| పెద్దసైజు గాజులు | 2 అం. పైబడినవి | జత 1-కి | రూ. 20-0-0 |
| మధ్యమసైజు గాజులు | $1\frac{3}{4}$ అం. నుండి 2 అం. లోపల | జత 1-కి | రూ. 15-0-0 |
| బేబీ సైజు గాజులు | $1\frac{3}{4}$ అం. లోపల | జత 1-కి | రూ. 10-0-0 |

వి. పి. చార్జీలు 0-10-0.



టి. సి. నాగలింగప్ప అండ్ కో.,

280, వాల్‌టాక్సురోడ్, పి. టి., మద్రాసు.

ఏజంటు :—శ్రీ కె. యస్. తిమ్మప్ప శెట్టిగారు, గోపువారి బిల్డింగ్సు, బెజవాడ.

నీటికంటే తుల్యంగా చూచారు. వారికంటే యెక్కువా! మనం? జరిగితే సుఖంగా...ఆ ఆశా సౌధాల్లో, ఆనంద డోలికల్లో తూగుటుయ్యాల లూగుదాం, లేదా !......నిరాశానిధుల్లో లీనమై పోదాం. దృఢ మనస్సుతో కృషిచేస్తే తప్పక జయిస్తాం. ఆ లోకాన్ని చేరుకుంటాం.

అదిగో, కోయిలొస్తోంది, మంచినీటికోసర మేమో !"

కమల గుండెల్లో చిన్నరాయి పడింది.

"ఇప్పుడెట్లా తప్పుకునేది"

కొంచెం చీకటిగానే వుంది. ఫరవాలేదంటూ యిరువురూ ఒకేగుప్పటిక్రింద దాక్కున్నారు.

"అక్కా! అక్కా!" (జవాబులేదు) లైటు వెలిగించి, మంచినీళ్లుత్రాగి, బావదగ్గర కొచ్చింది కోయిల.

"బావా! బావా!

అక్కాబావలు దొంగనిద్రలు గాఢంగా పోతున్నారు. కోకిల గుండె ఝల్లుమంది. కాళ్లు చేతులు కంపించినై. మాట్లాడకుండా వెళ్లి తన మంచంమ్మీద పండుకుంది కోయిల.

వీణ శృతులను మేళవిస్తూ తోడి పాడుతోంది కోయిల. వేకువఝామైంది. మృదు కమలలు నిద్రిస్తునేవున్నారు. పాటలుపాడి అక్కను మేల్కొల్పాలనుకుంది కోయిల. శృతులు మించిపోతునై. శబ్దం శృంగారాన్ని తలదన్నుతోంది. 'ఢాం...'మని పెద్ద శబ్దం. తంతి తెగిపోయింది. కోకిల వళ్లు ఝల్లు మంది. ఖంగారుపడుతూ అక్కదగ్గరకు పరుగెత్తు కొచ్చింది.

"అక్కా! అక్కా! తెల్లవారింది తలుపు తియ్యవే!" (ఎవ్వరూ పలుకలేదు) గట్టిగా పిలుస్తూ మంచంమ్మీదనుంచి క్రిందికి దొల్లింది కోయిల. కళ్లు విప్పి చూచేసరికి అక్క తన మంచంమీదే పండుకుని వుంది. బావాలేడూ ఎవరూ లేరు. హాస్టలంతా నిశ్శబ్దంగా వుంది. మరికొన్ని మంచినీళ్లు త్రాగి అక్కతోపాటు తానూ నిద్రించింది.

**నేప్రిన్**

దెబ్బలు, కురుపులు, తామర, ఎక్జిమా, గజ్జి, సుఖ వ్యాధులవలన కలిగిన పుండ్లు, తేలుకుట్లు, మూల శంఖ, కాల్పులు మొదలైనవాటిని, అద్భుతంగా నివారణచేస్తుంది. క్రొత్తచర్మం త్వరగా వచ్చేటందుకు సహాయపడుతుంది. ప్రతీయింటా తప్పనిసరిగా డాక్టరులా వుండితీరాల్సిన ఔషధం.

¼ ఔ. సీసా అణాలు 8. ½ ఔ. సీసా అణాలు 14.

**హొతెరిన**

అతిసారానికి, జిగట, రక్త విరోచనాలకి
అద్భుతమైన ఔషధం.
అతిసారం, జిగట, రక్త విరోచనాలు, వాంతులు, జబ్బువల్ల వచ్చిన జ్వరం వీటిని తగ్గించును.
అసాధ్యమైన జబ్బులన్నీ ఈ మందుకి
సాధ్యమౌతాయి.
6 మాత్రలు గల పేకెట్ 4 అణాలు.

**క్యాప్సినాల్**

దగ్గు, రొంపల్ని అశ్రద్ధగా చూడకండి.
ఎందుకంటే ఊపిరతిత్తులలో రకరకాల వ్యాధుల్ని తీసుకొస్తుంది. అలారాకుండా 'కాప్సినాల్' సహాయపడుతుంది.

దగ్గులు, రొంపలు, ఇన్‌ఫ్లుయన్జా, మొదలైన వ్యాధుల్ని నివారణచేస్తుంది.

6 మాత్రలు గల పేకెట్టు 4 అణాలు.
అన్నిషాపులలోనూ దొరకును.

The Lustre Manufacturing Co.,
Bangalore City.